విశాలాంధ్ర



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 26, జనవరి 2024 4పేజీలు

29న వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సుపోస్టర్ విడుదల

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : విజయవాడలో ఈనెల 29వ తేదీన జరగబోయే వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా రాష్ట్ర సదస్సును జయ ప్రదం చేయాలని, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్. మున్నా కోరారు. స్థానిక నెల్లూరు పట్టణంలోని 54 డివిజన్ సిపిఐ శాఖ కార్యాల యంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. అనం తరం మున్నా మాట్లాడుతూ నేటి యువత ఎదుర్కోవలసిన సవాళ్ల పై సదస్సు జరుగుతుందని తెలిపారు. అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నామని అన్నా రు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, ఉద్యోగ, ఉపాధి, రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం అంశాల పై సదస్సు లో చర్చ జరగనున్నట్లు తెలిపారు. అలా అందని ద్రాక్ష పండ్లు లా విద్య రాష్ట్రంలో ఉందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధానాలను యువతకు నాయ కులు వివరించి యువతను సదస్సులో చైతన్యం చేస్తారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కై పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జరగనున్న సదస్సుకు యువత, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ సిపిఐ శాఖ కార్యదర్శి సర్దార్, ఏఐవైఎఫ్ నగర అధ్య క్షులు గౌస్ బాషా, బాబయ్య, అస్లాం, అల్తాఫ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డి - వీపీఆర్

విపిర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు అమృతధార వాటర్ ప్లాంట్స్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సంక్షేమ రాష్ట్రంలో సంక్షేమ పథకాల సారధి మన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన వచ్చేఎన్నికల్లో తప్పకుండా సీఎం కుర్చీలో కూర్చోబెట్టుకోవాలని జిల్లాపార్టీ అధ్య క్షులు రాజ్యసభ సభ్యులు వైసీపీఎంపీఅభ్యర్థివేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి అన్నారు. కావున నియోజకవర్గంలోని బోగోలు మండలం నాగుల వరం బంగారుపాలెం జువ్వలదిన్నె కావలి మండలంలోని సర్వాయి పాలెం గ్రామాల్లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినఅమృత ధారవాటర్ ప్లాంట్లను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారితో కలిసిఈరోజుప్రారంభించారు. ఈ సందర్భంగా నాగులవరంలో ఏర్పాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాగులవరం, బంగారుపాలెం, జువ్వలదిన్నె, సర్వాయ పాలెం గ్రామంలో వీపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృత ధాం వాటర్ ప్లాంట్లనుప్రారంభించడంచాలా ఆనందంగాఉందన్నారు. ఇప్పటివరకు కావలి నియోజకవర్గంలోమొత్తం17 వాటర్ప్లాంట్లను ఏర్పాటుచేశామన్నారు. ఇందులో బోగోలు మండలానికి 5, కావలి మండలానికి 6 ఇచ్చామని చెప్పారు. మహానుభావులు శ్రీ పొట్టి శ్రీరాములు పుట్టిన జువ్వలదిన్నెలో ప్లాంట్ ఏర్పాటు చేయడం జీవి తంలో మర్చిపోలేని విషయమని చెప్పారు. జువ్వలదిన్నె, బంగారు పాలెం వంటివి తీర ప్రాంతాలు. అక్కడ తాగునీటికి ప్రజలు ఎన్నిఇబ్బందులుపడుతున్నారో తనకు తెలుసన్నారు. అలాంటి ప్రాం తాల్లో మంచినీరు అందించడం చాలాసంతోషంగా ఉందని పేర్కొన్నారు. 2017 ఏప్రిల్‌లో తొలి వాటర్ ప్లాంట్‌ను ఉదయగిరి ప్రాంతంలో ప్రారంభించామని, జిల్లావ్యాప్తంగా ఇప్పుడు వాటి సంఖ్య 120 కి చేరిందన్నారు. ఇలా ప్రజా సేవ చేసే భాగ్యం దక్కడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని, వాటర్ ప్లాంట్స్ లో ఏ సమస్య వచ్చినా మాదే బాధ్యత అని వివరించారు. మరమ్మతులన్నీ ఫౌండేషన్ తరఫునే చేయిస్తామని, ఇందులో ఎలాంటి సందేహాలు వద్దని చెప్పారు. ఇటీవల వైఎస్సార్ ఆసరా పథకం కింద స్వయం సహాయక సంఘాలకు నాలుగో విడత నిధులు సీఎం జగన్ విడుదల చేశారని, మన కావలి నియోజకవర్గంలో 4,380 గ్రూపు లకు దాదాపు 132 కోట్లు అందించి మహిళల అభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి పేదల పక్షపాతి. అనేక సంక్షేమ పథకాల ద్వారా బడుగు, బలహీనవర్గాలనుఆదుకుంటున్నారన్నారు. ఇక్కడ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టులతో స్థానికంగా వేలమందికి ఉపాధిని ఇవ్వబోతున్నారు. త్వరలోనే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను సీఎం ప్రారంభిస్తారు. ఈ ప్రాంతం ఎప్పటికీ సీఎం జగన్‌కిరుణపడి ఉండాలి. కావలి ఎమ్మెల్యేకు కష్టపడే తత్వం ఎక్కువ. ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంటారు. ప్రజలకు అందుబాటులో ఉండే ఇలాంటి వ్యక్తిని గెలిపించుకోవాలి. అలాగే నేను కూడా నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తు న్నా. కాబట్టి మీ అందరి ఆశీసులు నాకు ఉండాలి. నెల్లూరు జిల్లా అభివృద్ధి మా అందరి బాధ్యత. అటు నేను, ఇదే నియోజకవర్గానికి చెందిన బీద మస్తాన్ రావు ,అలాగే కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. మనం

2

నైతిక విలువలతో ఓటుహక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎంహరినారాయణన్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : భారత రాజ్యాంగం మనకు ప్రసాదించిన అత్యంత విలువైన ఓటుహక్కును నైతిక విలువలతో ప్రతిఒక్కరూ వినియోగించుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎంహరినారాయణన్ పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలనుజ్యోతిప్రజ్వలనతోకలెక్టర్,జాయింట్కలెక్టర్కూర్మనాథ్,డిఆర్వోలవన్న,ఆర్డీవోమలోల ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ 1949 నవంబరు 26న మన రాజ్యాంగం ఆమోదం పొందిన తరువాత 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఆవిర్భావమైందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్నినిర్వహించుకున్నట్లు చెప్పారు. మనం నిర్వహించుకునే సంక్రాంతి,ఉగాది,మదర్స్‌డే,ఉమెన్స్‌డే వంటి ప్రముఖ కార్యక్రమాలతో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం,సుమారు 96కోట్ల ఓటర్లు ఉన్న మనదేశంలో ప్రతిఒక్కరూ తప్పనిసరిగాగుర్తుపెట్టుకునిజాతీయఓటర్ల దినోత్సవాన్నిజరుపుకోవడమనందరి గర్వకార ణంగా భావించాలన్నారు. భారతదేశాన్నిఒక శక్తివంతమైన దేశంగా తయారుచేసి అతిపెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి దేశాన్ని కాపాడుకునేందుకు మనపెద్దలు మనకు కల్పించిన ఓటు హక్కును అందరూసద్వినియోగంచేసుకోవాలన్నారు. "ఈ దేశం మనకు ఏమి ఇచ్చిందని కాకుండా,దేశానికి మనం ఏమిఇచ్చాం"అనేప్రముఖరాజకీయవేత్త జోసఫ్ కెనడి పిలుపును అందరూ అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. మన దేశం భావి భారత తరాలకు కూడా ప్రజాస్వామ్య విలువలను అందించేలా, అత్యంత శక్తివం తమైన దేశంగా తయారయ్యేలా యువతీ యువకులు తమ ఓటుహక్కునునైతిక విలువతో ఉప యోగించు కునిమంచినాయకులను ఎన్నుకోవాలని

2

ఫామ్ 7 దుర్వినియోగంపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు



విశాలాంధ్ర-లింగసముద్రం : మండలంలోని చిన్న పవని గ్రామంలో బూత్ నెంబర్ 70,71,72 లో ఈనెల 11వ తేదీన ఆన్లైన్లో 49 ఓట్లను తొలగించమని గుడ్లూరు మండలం పొట్లూరు గ్రామానికి చెందిన యాసిన్ అనే పేరు మీద మరియు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తుల పేరు మీద మరో27 దరఖాస్తులను ఓట్లు తొలగింపుకు దరఖాస్తు చేసినారు వాస్తవ పరిస్థితులు పరిశీలిస్తే వాళ్లు పెట్టిన దరఖాస్తులన్నీ ఉద్దేశపూర్వకంగా పెట్టినవి గా వాళ్లు దరఖాస్తు పెట్టిన ఓట్లన్నీ చిన్న పవన గ్రామస్తులుగా వాళ్ల గ్రామంలోనే ఉన్నట్లు కొంతమంది ఉద్యోగరీత్యా బయట గ్రామాల్లో ఉన్నట్లు బయట గ్రామాల్లో ఉన్న వాళ్ళకి చిన్నపవని లో తప్ప మరే గ్రామంలో ఓట్లు లేవని వాళ్లందరూ టిడిపి సానుభూతిపరులని దురుద్దేశంతో వైసీపీ నాయకులు కుట్రపూరితంగా దరఖాస్తు చేయించినారని దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉద్దేశపూర్వకంగా ఫామ్ 7 దుర్వినియోగం చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవాలని లింగసముద్రం మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి పూరిమట్ల మాల్యాద్రి తెలియజేశారు అంతేకాకుండా చిన్న పవని గ్రామస్తులు సైతం ఈ విషయంపై కందుకూరు సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసినారు రాష్ట్రంలో టిడిపి కి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఇటువంటి నీతిమాలన చర్యలకు పాల్పడుతున్నారని వైసిపి కుట్రలను టిడిపి కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పుకొడతారని మీరు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన ఈసారి కందుకూరు నియోజకవర్గంలో టిడిపి గెలుపును ఎవరు ఆపలేరని పూరిమిట్ల మాల్యాద్రి ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో టిడిపి గ్రామ పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ సోంపల్లి మనోహర్, మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శిగొర్రె పాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కంటైనర్ టెర్మినల్ ను తరలిస్తే ప్రాణాలు అడ్డువేసి అడ్డుకుంటా : మంత్రి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర-ముత్తుకూరు : కృష్ణపట్నం పో ర్టు కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించే పరిస్థితి లేదని అలా జరిగితే తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అడ్డుకుంటానని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పొదుపు గ్రూపులకుఆసరా నాలుగవ విడత నిధులను ముత్తుకూరు మండలం పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సభలో గ్రూపులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 7,98, 395 స్వయం సహాయక సంఘాలకు 4 విడతల్లో షుమారు 25,570 కోట్ల రూపాయలు జమ చేసామని వెల్లడించారు. జిల్లాలో 4 విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 1074.39 కోట్ల నగదును బ్యాంకు ఖాతా లకు జమ చేశామని తెలిపారు. సర్వేపల్లి నియోజక వర్గం లో 4,063 యస్.హెచ్.జి గ్రూపులకు షుమారు 122.37 కోట్లు జమ చేసామని తెలిపారు. అలాగే ముత్తుకూరు మండలంలో నాలుగవ విడత ఆసరా కింద 790 గ్రూపులకు ఐదు కోట్ల 72 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగింది అన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే 4000 రూపాయలను 10 వేల రూపాయలకు పెంచాడన్నారు, అలాగే ఫిషింగ్ జెట్టి నీ కూడా నిర్మించడం జరిగిందన్నారు. అలాగే మత్స్యకారుల సంక్షేమానికి మార్కెట్ ని కూడా నిర్మించడం జరిగిందన్నారు. అలాగే విహో ఏ ల పదవీ కాలాన్ని పెంచి వారికి 8000 వేతనాన్ని పెంచిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలోవి అదనంగా 2000 రూపాయలతో కలిపి పదివేల రూపాయలను ఇస్తున్నామన్నారు. అలాగే మత్స్య కార్యతర ప్యాకేజీని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 45 ఏళ్లు నిండి 60 ఏళ్ల లోపు మహిళలకు ఏడాదికి 18750 చొప్పున 70 వేల రూపాయలను ఇవ్వడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన ఈ నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పిన ఒక్క హామీని కూడా నెరవేర్చడని అలాంటి వ్యక్తి చెప్పిన మాటలను విని మోసపోవద్దని వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీని గెలిపించాలని ఆయన కోరారు. సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిని అని చెప్పుకుంటున్న చంద్రమోహన్ రెడ్డి తనకు సీటు ఇచ్చే పరిస్థితి లేదన్న విషయం తెలుసుకోవడం విచారకరమన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలని ఏది కూడా వాస్తవికతకు దగ్గరగా కూడా ఉండదన్నారు. కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం వద్ద ముడుపుల కోసం బేరాలు సాగనందున ఏకంగా ఆ సంస్థపై చెన్నైకి తరలిపోతుందని ప్రచారం చేయడం సోమిరెడ్డికి తగదు అన్నారు. కృష్ణపట్నం పోర్టు అంటే దినదినాభివృద్ధి చెందుతున్న సంస్థని తమ కార్యకలాపాలను కూడా ప్రతి ఏడాది పెంచుకుంటూనే పోతుందని అలాంటి సంస్థపై అబద్ధం ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. కృష్ణపట్నం పోర్టు గాని, కంటైనర్ టెర్మినల్ ను గాని తరలించే ప్రయత్నం చేయడం లేదని ప్రతి ఏడాది అభివృద్ధి చెందుతున్న వారి వ్యాపారం లావాదేవీల పట్టికను కూడా తాను పరిశీలించడం జరిగిందన్నారు. సోమిరెడ్డికి ఆ సంస్థ ముడుపులు ముట్ట చెప్పనందునే అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కృష్ణపట్నం టెర్మినల్ ను తరలించే

2

నైతిక విలువలతో ఓటుహక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. జాయింట్‌కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూదేశ భవిష్యత్ యువతపై వుందని, ఓటుహక్కుతోనే సరైన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం వుంటుందన్నారు. ఐదేళ్లకొకసారివచ్చే ఓటుహక్కునుఅందరూసద్వినియోగంచేసుకోవాలని పిలుపునిచ్చారు.మనందరం స్వేచ్ఛగా జీవించాలంటే మెరుగైన ప్రభుత్వ పరిపాలన అవసరమని, అది కేవలం ఓటుహక్కు ద్వారానే సాధ్యమని, సరైన పద్ధతిలో విలువైన ఓటుహక్కునుఅందరూవినియోగించు కోవాలని జాయింట్ కలెక్టర్ పిలుపు నిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని దశాబ్దాలుగా ఓటు హక్కు వినియోగించు కుంటున్న సీనియర్ సిటజన్లుకెవి చలమయ్య, జగన్నాధం,అరుణాచలంతదితరులనుకలెక్టర్ ఘనంగా సత్కరించారు. జిల్లాలో పారదర్శ కంగా ఓటర్ల జాబితా రూపొందించేకు కృషి చేసిన ఎన్నికల అధికారులకు కలెక్టర్ ప్రసంసా పత్రం, జ్ఞాపిక అందించి సత్కరించారు. వీరిలో నుడా వీసీ బాపిరెడ్డి, కందుకూరు మున్సిపల్ కమిషనర్ మనోహర్, కావలి తహశీల్దారు మాధవరెడ్డి, ముత్తుకూరు తహశీల్దారు బాల కృష్ణారెడ్డి, పలువురు బూత్ లెవల్ అధికారులు వున్నారు. తొలిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థుల ఉపన్యాసాలు అందరిని ఆకట్టుకున్నారు. ఓటుహక్కును అమ్ముకుంటే మనల్ని మనం అమ్ముకున్నట్లేనని, బాగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుని ఓటుహక్కు వినియో గించాలన్న గొప్ప సందేశంతో విద్యార్థులు తమ ఉపన్యాసాల్లో వివరించారు. ఓటు గొప్పతనాన్ని వివరించిన కృష్ణచైతన్య కళాశాలకు చెందిన లక్ష్మి నరసింహ, వర్ష, సాదిక్‌ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం భారత ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ రాజీవ్ కుమార్ సందేశాన్ని విద్యార్థులకు వినిపించారు. విద్యార్థులచేత ఓటుహక్కు ఆవశ్యకత తెలిపేలా ప్రతిజ్ఞ చేయించారు. తొలుత నగరంలోని గాంధీబొమ్మ నుంచి కలెక్టరేట్ వరకు అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు గొప్పతనాన్ని తెలుపుతూ నినాదాలతో సాగిన ఈ ర్యాలీ నగర ప్రజలకు ఓటు విలువ మరొకసారి గుర్తుచేసేలా విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో నుడా వీసీ బాపిరెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ సుబహాన్, మున్సిపల్ అడిషనల్ కమిషన్ శర్మద, నెల్లూరు రూరల్, అర్బన్ తహశీల్దార్లు నిర్మలానంద బాబా, సోమ్లానాయక్, ఎంఇవో తిరుపాల్, ఎన్ఐసి డిఐఓ సురేష్, డిటిసిపివో దేవీకుమారి, రెవెన్యూ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి - వీపీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అందరం కలిసి జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం కుర్చీలో కూర్చోబెట్టాలి.అప్పుడే పేద ప్రజల జీవితాలు బాగుపడ తాయి అని అన్నారు. బంగారు పాలెంలో ఏర్పడేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు చిన్నారులతో కలిసి కోలాటం ఆడారు. అనంతరం కావలి పట్టణంలో కావలి మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండపనాయుడు 22వ సంస్మరణ దినం సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి, డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, బోగోలు జడ్పీటీసీ కీర్తన, యువ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, పార్టీ జిల్లా ట్రెజరర్ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ముఖ్య నాయకులు మల్లారెడ్డి, పోలయ్య, శ్రీనివాసులు రెడ్డి, శ్రీను, సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలు అడ్డువేసి అడ్డుకుంటా : మంత్రి గోవర్ధన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి వస్తే తాను ముందుండి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడ్డుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి.సాంబశివరెడ్డి, పొదుపు సంఘాల ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఇన్చార్జి ఏబీఎన్ చంచల బాబు, డిపిఎం భాను ప్రసాద్, వైసీపీ మండల కన్వీనర్ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండ వరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు వెంకటరమణయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు విజయకుమార్ రెడ్డి, నవీద్ భాష, వెంకటేశ్వర్లు, సీనమ్మ,సర్పంచులు ఊదురు లక్ష్మి, మస్తానమ్మ, అన్నా బత్తిన కృష్ణవేణి, నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు, నెల్లూరు శివప్రసాద్, పద్మనాభ రెడ్డి, శ్వేతా రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కోటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలోని వైఎస్ఆర్ సీపి సమావేశంలో రాపూరు మండల నాయకులు

విశాలాంధ్ర-రాపూరు:తాడేపల్లి లోని వైఎస్ ఆర్ సిపి కార్యాలయంలో విజయ సాయిరెడ్డి అద్వార్యంలో జరిగిన సమావేశంలో వేంకటగిరి నియేజకవర్గ మండల నాయకుల సమావేశంలో రాపూరు మండల నాయకులు రాపూరు మండల వైఎస్ఆర్ సిపి ప్రముఖులు ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన ఆలయ పాలకవర్గ మాజీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి - డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : "వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నగరపాలక, సచివాలయం సిబ్బందికి సూచించారు. స్థానిక గోమతి నగర్, అన్ లిమిటెడ్ షోరూం సమీపంలో, ఆర్.టి.ఓ ఆఫీసు రోడ్డు, కొండాయపాలెం చర్చ్ సమీపంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను గురువారం నిర్వహించారు. ఈ క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, నగర పాలక సంస్థ సెక్రటరీ హేమావతి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, నగర పాలక సంస్థ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పదవులతో పని లేకుండా ప్రజాసేవకు అంకితమైన నేత గొట్టిపాటి

విశాలాంధ్ర-జలదంకి: పదవులు ఉన్నా ,లేకున్నా ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా ప్రజాసేవకు అంకితమైన నేత స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు అని కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ అన్నారు. గురువారం గట్టుపల్లి లోని స్వర్గీయ కొండప నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొట్టిపాటి 22వ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ తాను మొట్టమొదటిగా పోయిన సంవత్సరం గొట్టిపాటి కొండప నాయుడు వర్ధంతిలో పాల్గొన్నా నని, మరలా ఈరోజు కూడా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. తన వద్దకు వచ్చే నాయకులు గొట్టిపాటి కొండప నాయుడు గురించి చెబుతుంటే ఆయనను చూడలేకపోయానే అనే బాధ తనకు కలుగుతుందన్నారు. ఎందరికో రాజకీయ అవకాశం కల్పించిన మహా నేత స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు అని, కొండప నాయుడు చేసిన సేవలను కొనియాడారు. గొట్టిపాటిని ఆదర్శంగా తీసుకుంటూ, ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి ముందుకెళ్దాం అంటూ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండల మాజీ ఉపాధ్యక్షులు తల్లపనేని మధుసూదన్ నాయుడు, కొల్ల రాధాకృష్ణ నాయుడు, అంబటి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మోదేపల్లి మాలకొండయ్య, కొర్రపాటి రామారావు, గంటా అశోక్, చింతలపాలెం నాయకులు మాల్యాద్రి నాయుడు, ముచ్చాల మధుసూదన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కాకర్ల ట్రస్ట్ సభ్యులు, గొట్టిపాటి అభిమానులు, పాల్గొన్నారు.

టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ మరియు రాజనీతి శాస్త్ర విభాగాల అధ్వర్యంలో, ఐక్యుఏసి సహకారంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్.రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు కోసం నమోదు చేసుకుని, రాబోయే అసెంబ్లీ మరియు సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఐక్యుఏసి విభాగాధిపతి, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్ మాట్లాడుతూ పౌరులు తమకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధిని అందించే ప్రభుత్వాలను ఎన్నుకోవాలని సూచించారు. జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ మరియు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నరేష్ రాజా, జాతీయ సేవా సంస్థ రెండవ కోఆర్డినేటర్ డాక్టర్. శంకర్ రావు లు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఓటు హక్కును చైతన్యంతో, వివేచనతో వినియోగించుకోవాలని మరియు తమ రాజకీయ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమం అనంతరం రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నరేష్ రాజా, విద్యార్థులు మరియు అధ్యాపకుల చేత భారత ఎన్నికల సంఘం సూచించిన ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, డాక్టర్ ఐ. అనూష, శ్రీమతి డి.ఇంద్రజ, డాక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

ఓటు పై విద్యార్థుల తో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర -మర్రిపాడు : మర్రిపాడు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం తహసీల్దార్ ఆనందరావు విద్యార్థుల తో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆనందరావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ఓటును , ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొవాలన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండాసమర్థవంతమైన నాయకులకు ఓటు వేసి అత్యంత శక్తివంతమైన దేశంగా అయ్యారయ్యేలా యువతి, యువకులు తమ ఓటు హక్కును నైతిక విలువతో ఉపయోగించుకోవాలని సూచించారు.అనంతరం సీనియర్ ఓటర్ల ను తహసీల్దార్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, వీఆర్వో హాజరత్, జూనియర్ అసిస్టెంట్ రవి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దుష్ప్రచారాలు, అవాస్తవాలు నమ్మకండి: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కృష్ణపట్నం పోర్టు మూతపడడం అసాధ్యమని టెర్మినల్ సర్వీసులు యధావిధిగా కొనసాగుతాయి. ప్రతి ఒక్క ఉద్యోగికి అండగా ఉంటామని,పోర్టును మరింత విస్తరించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కన్నారు. కృష్ణపట్నం పోర్టు మూత పడుతుందని, కంటైనర్ టెర్మినల్ తరలిస్తారని వస్తున్న అవాస్తవాలు, దుష్ప్రచారాలు నమ్మొద్దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం కృష్ణపట్నం పోర్టు టెర్మినల్‌ను మూసివేస్తారని, ఉద్యోగులను తొలగిస్తారనే పుకార్ల నేపథ్యంలో పోర్టు ఉద్యోగులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు మూతపడుతుందనే విషయాన్ని మంత్రి కొట్టిపారేశారు. పూర్తి అవాస్తవమన్నారు. ఇక కంటైనర్ టెర్మినల్ సర్వీసులు నిలిపోతాయనేది కూడా పూర్తిగా అవాస్తమని, ఈ విషయాన్ని పోర్టు యాజమాన్యం వారు ఖండిరచారని, యధావిధిగా కంటైనర్ టెర్మినల్ సేవలు కొనసాగిస్తామని స్పష్టంగా తెలిపారని, ఎవరూ ఆందోళన చెందాల్సినఅవసరంలేదన్నారు. ఒకవేళ ఎప్పుడైనా కంటైనర్ సర్వీసులనుతొలగించేందుకు పోర్టు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటే,కంటైనర్ సర్వీసెస్ ప్రొవైడర్స్ తరపున తాను పోరాటం చేస్తానన్నారు.కంటైనర్‌సర్వీసులు పోర్టుకు అనుసంధానంగాపనిచేయాలి తప్పఏఒక్కసర్వీసు కూడా పోర్టు నుంచి తొలగించేందుకు వీలులేదని, తొలగిస్తేఊరుకోమనిమంత్రిపేర్కొన్నారు.అవసరమైతే అదనంగా వెజల్స్ తెప్పించి కంటైనర్ సర్వీసు ద్వారా ఉపాధి పొందుతున్నవారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కంటైనర్ సర్వీసులో పనిచేస్తున్న సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించిఏఒక్క ఉద్యోగికి కూడా నష్టంజరగకుండా అండగా వుంటామని అవసరమైతే వారికి పోర్టులో ఇంతకంటే మెరుగైన ఉద్యోగాలిప్పిస్తామని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడిపోర్టును మరింత విస్తరిస్తామని, దేశానికే తలమానికంగా కృష్ణపట్నం పోర్టును నిలిచేలాచర్యలు తీసుకుంటామని మంత్రిస్పష్టం చేశారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ర్యాలీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ జూనియర్ కాలేజ్ విద్యార్థులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ ఆధ్వర్యంలో పట్టణంలో మాచవరం రోడ్‌లో ఆక్స్ఫర్డ్ కాలేజ్ నుండి గవర్నమెంట్ హాస్పి టల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రఫీ గారు మాట్లాడుతూ రహదారి భద్రత యొక్క ముఖ్య ఉద్దేశము ప్రతి ఒక్క వాహన చోదకుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారినపడకుండా మీరు మీ కుటుంబసభ్యులు క్షేమంగా ఉండాలన్నారు. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు, టూ వీలర్స్ మీద వెళ్లేట ప్పుడు తగు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. ఓవర్ స్పీడ్ వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని జీవితం చాలా విలువైనదని వాహనదారులు డ్రైవింగ్ చేసేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించ వలసిన నియమాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ హనీఫ్, మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, వాహనచోదకులు వాహనము నడుపునపుడు విధిగా లైసెన్స్ పొందిఉండాలని, విద్యార్థి దశనుండే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొంది ఆచరించవలెనని తెలియచేసారు. ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు,షావుల్ హమీద్,ఇర్ఫాన్, తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభిమానం పొందిన గొట్టిపాటి ఆదర్శనీయం

టిడిపి మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి : అప్పటికి ఇప్పటికి ఆదర్శంగా నిలిచి ప్రజల అభిమానాన్ని చూరగొన్న మహా నేత స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దా మని జలదంకి మండల టిడిపి అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి పిలుపు నిచ్చారు. గొట్టిపాటితో ఉన్న సంబంధాలను పులిగుంట మధుమోహన్ రెడ్డి గుర్తుకు తెచ్చు కున్నారు. గురువారం జలదంకి టీడీపీ కార్యాలయంలో టిడిపి, జనసేన నాయకులతో కలిసి స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు 22వ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు.గొట్టిపాటి కృషి వలననే జలదంకి మండల కేంద్రం అయిన దని, ప్రతి ఒక్కరికి విద్యను అందించాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయ జీవితంలో హాస్టల్లు, పాఠశాలల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులకు చదువుకునేందుకు అవకాశం కల్పించి ఎన్నో కుటుంబాలలో వెలుగులు నింపారన్నారు. ఎమ్మెల్యేగా, సమితి ప్రెసిడెంట్ గా, గ్రంథాలయ చైర్మన్ గా పంచాయతీ స్థాయి నుంచి అసెంబ్లీ వరకు ఆయన ఏ పదవిలో ఉన్న ఆ పదవికి వన్నెతెచ్చారన్నారు.ఉదయగిరి నియోజకవర్గం టిడిపి రైతు అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గొట్టిపాటి కొండప నాయుడు ని తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ మరచిపోదని, ఆయన ఆశయ సాధన కోసం పనిచేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య మాట్లాడుతూ గొట్టిపాటి జీవితం నేటి తరానికే కాక వచ్చే తరానికి కూడా ఆదర్శమన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్, కావలి ఏఎంసి మాజీ డైరెక్టర్ పచ్చ పెంచలనాయుడు, సోమవరపు పాడు మాజీ సర్పంచ్ పి. రమణయ్య, ఎస్సీ సెల్ నాయకులు ఉప్పుటూరి లాజర్ తదితరులు స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునగాల తిరుమలరెడ్డి, కర్రీ ఆవుల అప్పలనాయుడు, వింత సుబ్బారెడ్డి, సురే శేషారెడ్డి, జనసేన టిడిపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

కౌశల్ యోజన పథకానికి ఎన్నికైన స్వర్ణకారుడు ఆర్కాట్ కుమార్

-గణతంత్ర దినోత్సవ వేడుకకు ఢిల్లీకి ఆహ్వానం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ప్రధానమంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకం ద్వారా స్వర్ణకారుడు ఆర్కాట్ కుమార్ ఎన్నిక య్యారు. నేడు ఢిల్లీలో జరుగుతున్న 75వ గణతంత్ర దినోత్స వానికి ఆహ్వానం అందినట్లు, పీఎం విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్, నవ నిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు, స్వర్ణకారుడు కుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నవ్యాం ధ్రప్రదేశ్ నుంచి తమను ఆహ్వా నించినందుకు నాయకులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. తనకు గణతంత్ర దినోత్సవంలో పాల్గొనేందుకు ఆహ్వానం పంపి, ఇంత పెద్ద అవకాశం కల్పించిన ఎంఎస్ఎంఈ, డిఐసి, ఆర్టిజన్స్ రాష్ట్ర కన్వీనర్ బంగారు బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. నెల్లూరు జిల్లాలో అనేక మంది పథకానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. తాను వృత్తిపరంగా ఏళ్ల తరబడి స్వర్ణకారుడుగా జీవనం సాగిస్తున్నానని తెలిపారు. తాము స్వర్ణకార వృత్తిలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క స్వర్ణకారునికి ఈ పథకం అందుకని అభివృద్ధి చెందాలని కోరారు.

నేదురుమల్లి రాజ్యలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్

విశాలాంధ్ర-రాపూరు:మాజీ మంత్రి దివంగత నేత మాజీ సిఎం నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సతీమణి తిరుపతి జిల్లా వైఎస్సార్ సిపి అధ్య క్షులు,వేం కటగిరి నియేజక వర్గ కన్వీ నర్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తల్లి నేదురుమల్లి రాజ్యలక్ష్మిని రా పూరు మండలం గోనుపల్లి వైఎస్ఆ ర్ సిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నెల్లూరు శివకుమార్ రెడ్డి వేంకటగిరి లోని అమె నివాసం లో మర్యాదపూర్యకంగా కలిసారు.

నెల్లూరులో దోమల సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలో దోమల సమస్య పరిష్కరించాలని, యుద్ధ ప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నుండి వి ఆర్ సి సెంటర్ వరకు వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గాంధీ బొమ్మ సెంటర్ నుండి దోమతెరలతో, దోమల బ్యాట్ లను చేత పట్టుకుని సమస్య తీవ్రత తెలిసే విధంగా నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం విఆర్సి సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నగర కార్యదర్శి కత్తి శ్రీని వాసులు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో దోమలు విజృంభి స్తున్నాయన్నారు. దోమల బెడద తట్టుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విష జ్వరాలు,అంటు వ్యాధులు, చర్మ వ్యాధులతో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థలో పారిశుద్యం, డ్రైనేజీ,దోమల నిర్మూలన కోసం ప్రతి సంవ త్సరం వందల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చూపిస్తున్నారని అన్నారు. నగరంలోని 54 డివిజన్లలో ఎక్కడ కూడా సైడ్ కాలువలలో బేటెక్స్ ఆయిల్ స్ప్రే చేయడం, మురికి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ చేయడం లాంటి చర్యలు నిర్వహించడం లేదని అన్నారు. నెల్లూరు చెరువు నుండి నగరంలో గుండా వెళ్లే ప్రధాన పంట కాలువలు వ్యర్థాలతో నిండిపోయి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా తయారయ్యి ఉన్నాయని అన్నారు. అనేక చోట్ల ఖాళీ స్థలాలలో నీళ్లు నిలువ ఉండడం వల్ల మురికి గుంటలుగా తయారయ్యాయన్నారు. దోమల నిర్మూలన కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి దోమల సమస్య పరిష్క రించాలని డిమాండ్ చేశారు. దోమల నిర్మూలన కోసం వెచ్చించిన నిధులపై విచారణ జరపాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. నగర ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడడం సరైన పద్ధతి కాదని అన్నారు.గడచిన నాలుగున్నర సంవత్సర కాలంలో సింహపురిని దోమలపురిగా మార్చిన ఘనత వైసిపి పాలకులకు దక్కుతుందని అన్నారు. దోమల బెడదని తట్టుకోలేక ప్రజలు వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. దోమ ల నివారణ చర్యలు వారంలోపు చేపట్టకపోతే నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో జినాగేశ్వరరావు, పిసూర్యనారాయణ, షేక్.మస్తాన్బి, ,కతి పద్మలు మూలం.ప్రసాద్,ఆర్శ్రీనివాసులు,చిరంజీవి రషీద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రిపబ్లిక్ డేకి సర్వాంగ సుందరంగా మండలకార్యాలయం

విశాలాంధ్ర-రాపూరు:జనవరి 26 వ తేది రిపబ్లిక్ డే సందర్భంగా సర్వాం గ సుందరంగా రాపూరు మండల కార్యాలయం ప్రాంగణంలో అలంక రణలు నిర్వహిస్తున్నారు.జాతీయ జెండా పతాకాలతో అవరణ మంతా అలంకరించండం శుక్రవారం రిపబ్లిక్ డే కార్యకరమానికి అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.

గట్టుపల్లిలో సిసి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

విశాలాంధ్ర-జలదంకి : గట్టుపల్లిలోని పలు వీధు లలో సీసీ రోడ్ల నిర్మా ణానికి సర్పంచ్ కాకాని ప్రశాంతి శ్రీకారం చుటా ్టరు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పంచాయతీ పరిధిలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల అభ్యర్థన మేరకు, మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలోనే జగనన్న ముఖ్యమంత్రిగా, ఉదయగిరి ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి అయితేనే ఉదయగిరి నియో జకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కాకాని మహదేవయ్య, వార్డు సభ్యులు ఆతిన సురేష్, ఎస్ ఎల్ సి వైస్ చైర్మన్ చలంచర్ల భాస్కర్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్ ఎస్సైగా పి. నరేష్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు రూరల్ ఎస్సైగా పి. నరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఏఎస్ పేట నుండి బదిలీపై కందుకూరు రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు గతం లో నెల్లూరు బాలాజీ నగర్ పని చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధి లోని శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు ఫ్రెండ్లీ పోలీస్ అమలు చేస్తానని ఎస్సై నరేష్ తెలిపారు పేకాట జూదం కోడిపందాలు ఇసుక అక్రమ రవాణా గ్రామాల్లో బెల్ట్ షాపులు పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మద్దుల మడుగు పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద పట్టుబడ్డ నగదు

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు లోని మద్దుల మడుగు వద్ద పోలీస్ చెక్ పోస్టు పోలీసుల వాహన తనిఖీలలో నగదు పట్టు బడిన వివరాలు విలే కరులతో పోలీస్ స్టేషన్‌లో సిఐ సుబ్రమణ్యం,ఎస్ఐ మాల్యాద్రి, పాల్గొ న్న కార్యక్రమములో సిఐ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమ లేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి కోటారెడ్డి ఆధ్వర్యం లో రాపూరు ముద్దుల మడుగు సెంటర్లో పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో బిల్లులు లేకుండా తరలిస్తున్న రూ.3, 50,000 రాపూరు ఎస్సై మాల్యాద్రి తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారని రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మలిశెట్టి సుబ్రహ్మణ్యం తెలియజెసారు రాపూరు పంచాయ తీ మద్దెలమడుగు సెంటర్లో పోలీసు లు నిర్వహిస్తున్న తనిఖీల్లో బిల్లులు లేకుండా తరలిస్తున్న రూ. 3,50,000రాపూర్ ఎస్సై మాలాద్రి తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు శ్రీనివాసరావు విజయవాడ నుంచి రాజంపేటకి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. బిల్లులు లేకుండా నగదు బదిలీ చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం మరియు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సమర్థవం తమైన నాయకులకే ఓటు వేయాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు విద్యార్థుల చేత ఓటురు ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలో రెవెన్యూ శాఖ వారు నిర్వహించిన ర్యాలీలో చరిత్ర అధ్యాపకులు సిహెచ్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సమరసతా వేదిక ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : ఈనెల 26న శుక్రవారం ఉదయం 10 గంటలకు రిపబ్లిక్ డే సందర్భంగా నెల్లూరు జిల్లా సామాజిక సమ రసత వేదిక ఆధ్వర్యంలో విఆర్‌సి కూడలి లోని అంబేడ్కర్ విగ్ర హానికి పూలమాల అలంకరణ కార్యక్రమం , భారత రాజ్యాంగ విశిష్టత గురించి , తద్వారా మనం సాధించిన విజయాల గురించి, పత్రికా ప్రసంగం ఉంటుంది అందువల్ల వేదికలో బాధ్యత గల సభ్యులు అందరూ తప్పక హాజరు కావలసిందిగా నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక జిల్లా కార్యదర్శి గోళ్ళ కేశవులు గురువారం ఒక ప్రకటనటలో కోరారు.

ఓటుహక్కువినియోగంపై ఎస్పీతిరుమలేశ్వర రెడ్డి ప్రతిజ్ఞ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:జాతీయ ఓటర్లదినోత్సవంసందర్భంగా గురువారం పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందుపోలీసుఅధికారులు,సిబ్బందిచే ప్రతిజ్ఞచేయించి, ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించియస్పి. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత కీలకమైన ఆయుధం.ఓటరు దినోత్సవం ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారిత, జాగురూకత, భద్రత కల్పిస్తూ, సమాచారాన్ని అందించడం.ప్రతి ఒక్కరూస్వేచ్ఛా యుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి. మీతోపాటు కుటుంబ సభ్యులకు, తోటిస్నేహితులు, స్థానికులకు చైతన్యం కల్పించాలిజిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలోనూ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలచేఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి దేశపౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపైవిశ్వాసంతో,మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిల బెడతామని, మతంజాతి,కులం,వర్గం,భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతిఎన్నికలో నిర్భయంగా ఓటువేస్తామని అని ప్రతిజ్ఞ చేశారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ తో మెరుగైన సేవలు

– వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్: నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో అత్యాధునిక సాంకేతికత కల్గిన కమాండ్ కంట్రోల్ సెంటర్ తో ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించగలమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన కమాండ్ కంట్రోల్ విభాగాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ముందుగా మంత్రిని ఆహ్వానిస్తూ నగర పాలక సంస్థ తరపున కమిషనర్ వికాస్ మర్మత్ పూర్ణ కుంభంతో స్వాగతించారు. మంత్రితో పాటు కార్యక్రమంలో గౌరవ ఎంపీలు ఆదాల ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో నగర వ్యాప్తంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని, పారిశుధ్య నిర్వహణ పనులను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచే పర్యవేక్షించే సాంకేతికతను సెంటర్‌లో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కొండ్రెడ్డి రంగారెడ్డి, వివిధ డివిజనుల కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశెనగ సాగుపై రైతాంగానికి అవగాహన

విశాలాంధ్ర-ముత్తుకూరు : సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రంలో భాగంగా వేరుశనగ రైతు లకు జిప్సం పంపిణీ చేసిన కె.వి.కె శాస్త్రవేత్త. కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త డి. విజయ్ కుమార్ నాయక్ ఆధ్వర్యములో ముత్తుకూరు మండల వ్యవసాయ కార్యాలయంలో వేరుశనగ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రం లో భాగంగా 50 మంది వేరుశనగ రైతులకు ఎకరాకు 4 బ్యాగుల చొప్పున జిప్సం పంపిణీ చేయడం జరిగింది. అదేవిదంగా వేరుశనగ కు ఆషించు పురుగులు ,తెగుళ్ల యాజమాన్య పద్ధతులను తెలిపి రసాయన మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ఏ.డి.ఏ. రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం తరుపున ఇస్తునటువంటి మందులను ఎరువులను వేరుశనగ రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. ముత్తుకూరు మండల వ్యవస్థాధికారి జ్యోష్ణ రాణి మాట్లాడుతూ సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శనా క్షేత్రం లో భాగంగా కె.వి.కె. వారు ఇచ్చిన జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు ప్రతి రైతు పొలాలలో అమర్చాలని తెలిపారు. అదే విధంగా పురుగులు తెగుళ్ళు యాజమాన్య గురించి శాస్త్రవేత్తల సలహాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అగ్రికల్చర్ సహాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ ల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ. ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో నామీద నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. 300 పైచిలుకు కాలేజీలు అసోసియేషన్ లో సభ్యత్వం పొంది ఉన్నారని ఆయన తెలిపారు. ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యా ప్రమాణాలు మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సూచనలు సలహాలు ఈ అసోసియేషన్ కమిటీ సభ్యులు అందిస్తుందని తెలిపారు. మరియు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అసోసియేషన్ సమన్వయకర్తగా ఉంటుందని తెలిపారు. ఈ పదవి ద్వారా తనమీద మరింత బాధ్యత లు పెరిగాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అభివృద్ధి కృషి చేస్తానని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

తోటపల్లి గూడూరు మండలంలో వైసీపీని నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో ఊళ్లకు ఊళ్లు టీడీపీకి అనుకూలంగా ఏకమవుతుండటంతో చాలా సంతోషం కలిగిస్తున్నాయని మాజీ మంత్రి సోమిరెడ్డి అన్నారు. అల్లిపురంలోని ఆయన ఇంటి వద్ద గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. కాకాణి చేయించే డూప్ చేరికలు కాదు. పక్కా వైసీపీనాయకులు ఆపార్టీని వీడి టీడీపీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో ఈ పంచాయతీలో ఏజెంట్లను వెతుక్కోవాల్సిన పరిస్థితి కాకాణికి వచ్చిందిసర్వేపల్లి నియో జకవర్గంలో దాదాపు అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కాకాణికి ఎదురుకాబోతోంది. గతంలో నేను మంత్రిగా మల్లికార్జునపురాన్ని దత్తత తీసుకున్నాను. కాలనీ ఇళ్లకు ప్రభుత్వం ఇచ్చే నిధులు కాక ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీలకు రూ.50 వేలు చొప్పున ఇచ్చి అత్యంత నాణ్యతతో ఇళ్లనిర్మాణంచేపట్టాంవైసీపీహయాంలోఅదే ప్రాం తంలో కాకాణి ఇళ్లు కట్టిస్తామంటూ ఇంటికి60వేలు చొప్పునసోమిరెడ్డి ఆరోపిం చారు. తుఫాన్ కారణంగా గిరిజనులు, దళితులు ఉపాధి కోల్పోతే నాలుగైదు కుటుం బాలకు సాయంపరిమితం చేశారు. పేదలు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోలేని కాకాణిమంత్రిగా,ఎమ్మెల్యేగా అనర్హుడు గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో తుఫాన్ సంభవిస్తే మల్లికార్జునపురంలో ఇంటింటికి రూ.4 వేలు,20 కేజీల బియ్యం అందజేశాం.వైసీపీ పాలనలో గిరిజనులు, పేదలను కూడా వదిలిపెట్టకుండా దోచుకుంటున్నారు. వెంకటాచలంలోని గోదాముల్లో పేదల ఇళ్ల నిర్మాణానికిసంబంధించిన స్టీలు, సిమెంట్ మాయంచేసేశా రని సోమిరెడ్డి ఆరోపించారు కావల్ రెడ్డి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, క్లస్టర్ ఇంచార్జీ కోడూరు శ్రీనివాసులు రెడ్డి, తాళ్ళూరు. వెంకటరమణయ్య, జీవత్నం తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై ఎస్ఐ మెరుపు దాడి

25

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం గురువింద పూడి గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ పై మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ బుధవారం రాత్రి మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మీడియాతో మాట్లాడుతూ గత రాత్రి తనకు రాబడిన సమాచారం మేరకు చల్లా వెంకటేశ్వర్లు బెల్ట్ షాప్ నడుపుతుండగా, దాడులు నిర్వహించారు. అతని నుండి 44 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాదీన పరుచుకొని, కేసు నమోదు చేసి కొట్టుకు హాజరు పరిచా మన్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వారి సమాచారాన్ని ఎవరైనా అందచేస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బీజేపీ తీర్థం పుచ్చుకున్న ఉన్నం భాస్కరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : రోజు రోజుకు కందుకూరు నియోజక వర్గంలో రాజకీయ సమీకరణాలు మారి పోతున్నాయి. నిన్న మొన్నటి వరకూ బి.జే.పి.లో కీలకంగా ఉన్న మహిళా నేతలలో ఒకరైన ఉన్నం.నళినీ దేవి బి.జే.పి. నుంచి అనూహ్యంగా తెలుగు దేశం పార్టీలో చేరడం జరిగింది. అయితే గతంలో కందుకూరు పట్టణ టిడిపి నేతలలో, పలుకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ రాజకీయాలలో ప్రధాన భూమిక పోషించి, గత కొంత కాలంగా తన విద్యా సంస్థలు, వ్యాపార సంస్థల అభివృద్ధిపై దృష్టి సారించి ఉన్న బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం. భాస్కర్ రావు (వి .బి.ఆర్) అనూహ్యంగా బి.జే.పి.తీర్థం పుచ్చుకున్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గురువారం కందుకూర్ బి.ఆర్. ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల అధినేత ఉన్న%శీ% భాస్కరరావు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో లాంచనంగా బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు, ప్రాభవానికి, అంకితభావంతో, సమైక్యంగా, సముచితంగా పని చేస్తామన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ప్రస్తుతం పని చేస్తున్న అన్ని స్థాయిల లోని నేతలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పురంధేశ్వరి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర బాధ్యులు తోబాటు, కందుకూరు భాజపా నేతలు మన్నేపల్లి వర ప్రసాదరావు, జే. వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులు క్యాన్సర్‌పై అవగాహన పెంచుకోవాలి ..డాక్టర్ యం.వి. రమణయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలోని గ్రామీణ వైద్యులైన పిఎంపి, ఆర్ఎంపి, వైయస్సార్ ఆరోగ్య విభాగం, వైఎస్ఆర్ ఆర్ఎంపి సభ్యులు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మేకల వెంకటరమణయ్య అన్నారు. రామచంద్రారెడ్డి హాస్పిటల్లోని డాక్టర్ రమణయ్య చాంబర్‌లో గ్రామీణ వైద్యులు ఏర్పాటు చేసిన క్యాన్సర్ పై అవగాహన, విజయవాడలో జరిగే గ్రామీణ వైద్యుల మహాసభ వాల్ పోస్టర్స్‌ను గురువారంవిడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మారుమూల ప్రాంతాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నది గ్రామీణ వైద్యులు మాత్రమేనని, అటవీ ప్రాంతాల్లో, సముద్రతీరాల్లో సైతం వీరిసేవలవల్లనే ప్రజలు ఆరోగ్యంతో ఉన్నారనేది వాస్తవమని, ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకుని, వారి కుటుంబంలోఒకరిగా వీరు వైద్యసేవలు అందిస్తున్నారని, వారులేని ప్రాంతం ఏదిలేదని, ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యంపైనే వీరు శ్రద్ధవహించి ప్రాథమిక వైద్య సేవలు నిర్వహిస్తున్నారన్నారు. సమస్యలను పరిష్కరించుకునేందుకు మరియు వారి ఐక్యతను చాటేందుకు ఫిబ్రవరి 4వ తేదీన విజయవాడలో భారీర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రస్తుతం ప్రపంచమంతా జవాబులేని ప్రశ్నగానే క్యాన్సర్ మిగిలిపోయిందని, రకరకాల క్యాన్సర్లతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని, చెడు అలవాట్లు, వంశ పారంపర్యం, కాలుష్యం, భోజన అలవాట్లలో వచ్చిన మార్పులు, అవగాహనా లోపంవల్ల క్యాన్సర్ వ్యాధి రోజురోజుకు పెరుగుతుందని, దానిని నివారించేందుకు ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి తొలి దశలోనే వైద్యసహాయం తీసుకొని చికిత్స చేయించుకోవాలని, చికిత్స కన్నా ముందుగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకొని, నిర్ధారణ అయిన తర్వాత క్రమం తప్పకుండాచికిత్సతీసుకోవాలన్నారు, ఉద్యమరూపంలో క్యాన్సర్ నిరోధానికి ప్రతి ఒక్కరూముందుకురావాలని, క్యాన్సర్నివారణకుప్రతిన చేపట్టవలసినఅవసరముందనిఅన్నారు. సిపి అండ్ పి.హెచ్.పి.డబ్ల్యూ.ఏ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4న విజయవాడలో జరిగే మహాసభకు నెల్లూరు జిల్లాలోని గ్రామీణ వైద్యులందరూ వేలాదిగా తరలి రావాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల నాయకులు శాఖవరపు వేణుగోపాల్ కే.రవీంద్రబాబు,ఎం.రోజారాణి,షేక్ గౌస్ బాషా,చిట్లూరు వీరయ్య, దేవరకొండ శ్రీనివాసులు,నరసాపురం ప్రసాదు,ఎం.విజయకుమార్తదితరులు పాల్గొన్నారు.

స్మశానానికి దారి కావాలని తాహసిల్దార్‌కు వినతి పత్రం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల పరిధిలోని జట్ల కొండూరు పంచాయితీ అరుంధతివాడ ప్రజలు ఎన్నో సంవత్సరాలనుండి ఉంటున్న వారికీ స్మశాననికి దారిలేక చాలా ఇబంది పడుతున్నారు, దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపాలని తాహసిల్దార్ కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఉన్న స్మశానం దారి సర్వే నెంబర్ 462.465 లో 20 సెంట్లు అదే గ్రామంలో ఉన్న నాయకుడు పేర్లు నమోదు చేసుకున్నాడు,దీనివలన అరుంధతివాడ ప్రజలు దారి లేక చాలా ఇబ్బంది పడుతామని తెలియ చేశారు. కావున అధికారులు విచారించి దారిని ఇచ్చి పేదవారికి న్యాయం చేయవలసిందిగ కోరుచున్నాము.పై విషయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చొరవ తో సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.